స్పామ్ కాల్స్, మెసేజ్‌లకు చెక్

న్యూఢిల్లీ, నవంబర్ 26: పనిలో ఉన్నప్పుడో.. ప్రయాణం చేస్తున్నప్పుడో.. లేక విశ్రాంతి తీసుకుంటున్నప్పుడో కొంపలు మునిగిపోతున్నట్టు కాల్స్ వస్తూంటాయి. తీరా ఫోన్ ఎత్తి మాట్లాడితే.. అక్కడ ఆ ప్లాట్, ఇక్కడ ఈ క్రెడిట్ కార్డ్ ఆఫర్ అంటూ రకరకాల అడ్వర్టైజ్‌మెంట్లు. ఇక ఇన్‌బాక్స్ నిండిపోయేలా ఎస్ఎంఎస్‌ల సంగతి సరేసరి. ఆ ఫోన్ కాల్స్‌ను ఎత్తలేక, ఈ మెసేజ్‌లను డిలీట్ చేయలేక మొబైల్ ఫోన్ యూజర్లు సతమతమైపోతున్నారంటే అతిశయోక్తి కాదు. మన లో చాలామందిదీ ఇదే పరిస్థితి.

ఇదీ సంగతి..

అవాంఛిత మొబైల్ ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్‌లు ఇటీవలి కాలంలో బాగా పెరిగిపోయాయి. అయితే కొత్తగా వస్తున్న కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషీన్ లెర్నింగ్‌లు ఈ సమస్య నుంచి మనల్ని బయటపడేస్తాయనుకుంటే పొరబాటే. ఎందుకంటే సైబర్ క్రిమినల్స్ ఈ టెక్నాలజీలనే వాడుతున్నారిప్పుడు. రోబోకాల్ వంటి టెక్నిక్స్‌ను ఉపయోగించి మొబైల్ ఫోన్ యూజర్లకు స్పామ్ కాల్స్, ఎస్ఎంఎస్‌లను చేస్తున్నారు మరి.

ఏం చేయాలి?

నిజానికి గత కొన్నేండ్లుగా టెలికం రెగ్యులేటర్ ట్రాయ్.. మొబైల్ ఫోన్ వినియోగదారులను ఎంతగానో విసిగిస్తున్న ఈ అవాంఛిత కాల్స్, మెసేజ్‌లకు అడ్డుకట్ట వేయాలని తీవ్రంగానే శ్రమిస్తున్నది. ఈ క్రమంలో వచ్చినదే 'డు నాట్ డిస్టర్బ్ (డీఎన్‌డీ)' సదుపాయం. మీ మొబైల్ నెంబర్‌కు డీఎన్‌డీని యాక్టివేట్ చేయడం ద్వారా స్పామ్ కాల్స్, మెసేజ్‌ల సమస్య నుంచి బయటపడవచ్చు. అయితే కొన్ని మొబైల్ ఫోన్స్‌లో మెసేజ్ యాప్‌లోనే వద్దనుకున్న మెసేజ్‌ను మార్క్‌చేసి వాటిని ఆపేసుకోవచ్చు.

డీఎన్‌డీ యాక్టివేట్ ఎలా?

ఎయిర్‌టెల్ కస్టమర్లు

- ఎయిర్‌టెల్ డీఎన్‌డీ వెబ్‌సైట్‌కు వెళ్లాలి.
- కిందనున్న రెడ్ కలర్ సెక్షన్‌లో 'క్లిక్ హియర్'పై క్లిక్ చేయాలి.
- అక్కడ తెరుచుకునే బాక్స్‌లో మీ మొబైల్ నెంబర్‌ను టైప్ చేయాలి.
- వచ్చే ఓటీపీతో కొత్త స్క్రీన్‌లోకి వెళ్లి 'స్టాప్ ఆల్'ను ఎంచుకోవాలి. లేదా 1909కు 'START 0' అని మెసేజ్ పెట్టినా డీఎన్‌డీ అవుతుంది.

జియో కస్టమర్లు

- మైజియో యాప్‌కు వెళ్లాలి.
- అక్కడ మోర్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి.
- ఆ తర్వాత 'డు నాట్ డిస్టర్బ్'పై క్లిక్ చేయాలి.
- 'సెట్ ప్రిఫరెన్స్'ను ఎంచుకోవాలి.
- పుల్లి బ్లాక్డ్‌ను ఎంచుకొంటే అన్నీ ఆగిపోతాయి.
- అయితే బ్యాంక్ లావాదేవీ సంబంధిత మెసేజ్‌లు, ప్రభుత్వ ఏజెన్సీల సందేశాలు ఆగవు.

వీఐ కస్టమర్లు

- మైవీఐ.ఇన్/డీఎన్‌డీ వెబ్‌సైట్‌కు వెళ్లాలి.
- అక్కడ మీ మొబైల్ నెంబర్‌ను ఎంటర్ చేయాలి. సెండ్ ఓటీపీపై క్లిక్ చేయాలి.
- ఓటీపీని ఎంటర్ చేసి వెరిఫైపై క్లిక్ చేయాలి.
- ఫుల్, పార్షియల్ డీఎన్‌డీ లేదా బ్లాక్ ప్రమోషన్స్‌లో ఏదో ఒకదాన్ని ఎంచుకోవచ్చు.



భారీగా తగ్గిన బంగారం ధర

2 రోజుల్లో తులం రూ.2,400 డౌన్ • హైదరాబాద్‌లో రూ.77,240

హైదరాబాద్/న్యూఢిల్లీ, నవంబర్ 26: దేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు మళ్లీ తగ్గుముఖం పడుతున్నాయి. ఆ మధ్య ఆల్ టైమ్ హై రికార్డులతో హోరెత్తించినా.. ఆ తర్వాత వరుసగా క్షీణించాయి. కానీ తిరిగి పరుగులు పెట్టిన గోల్డ్ రేట్లు.. ఇప్పుడు పతనం దిశగా సాగుతున్నాయి. ఈ క్రమంలోనే మంగళవారం హైదరాబాద్‌లో తులం 24 క్యారెట్ బంగారం ధర ఏకంగా రూ.1,310 పడిపోయింది. రూ.77,240 వద్ద స్థిరపడింది. సోమవారం కూడా రూ.1,090 కోల్పోయిన విషయం తెలిసిందే. ఇక 22 క్యారెట్ రేటు ఈ ఒక్కరోజే రూ.1,200 తగ్గి 10 గ్రాములు రూ.70,800 వద్ద నిలిచింది. అంతకుముందు రోజు రూ.1,000 పడిపోయింది. దేశ రాజధాని ఢిల్లీలో తులం పసిడి విలువ రూ.1,250 క్షీణించి రూ.78,150 పలుకుతున్నది. సోమవారం రూ.1,000 తగ్గిన సంగతి విదితమే. అలాగే కిలో వెండి ధర రూ.1,100 తగ్గి రూ.90,600లుగా ఉన్నది. మునుపటి రోజు రూ.1,600 పడిపోయింది. కరెన్సీ మార్కెట్‌లో డాలర్ బలోపేతం.. గ్లోబల్ గోల్డ్ మార్కెట్‌ను షేక్ చేస్తున్నది.

శశి రుయా కన్నుమూత

న్యూఢిల్లీ, నవంబర్ 26: బహుళ వ్యాపార, పారిశ్రామిక రంగ సంస్థ ఎస్సార్ గ్రూప్ వ్యవస్థాపకుల్లో ఒకరైన శశికాంత్ రుయా కన్నుమూశారు. ఆయన వయసు 80 ఏండ్లు. అనారోగ్య సమస్యలతో సోమవారం అర్ధరాత్రి ముంబైలో మరణించినట్టు రుయా కుటుంబం ఓ ప్రకటనలో మంగళవారం తెలియజేసింది. తన సోదరుడు రవి రుయాతో కలిసి 1969లో ఎస్సార్‌ను శశి రుయా ప్రారంభించారు.

ఓలా ఎలక్ట్రిక్ మంగళవారం గిగ్, గిగ్‌ప్లస్ పేరిట కమర్షియల్ స్కూటర్లను తెచ్చింది. ఎక్స్‌షోరూం ధరల శ్రేణి రూ.39,999-49,999. సింగిల్ చార్జింగ్‌పై 112 కిమీ దాకా వెళ్లగలవు. ఎస్1 జెడ్, జెడ్‌ప్లస్ మోడళ్లనూ ఆవిష్కరించింది. ధరల శ్రేణి రూ.59,999-64,999.

బయోసిమిలర్స్ ఉత్పత్తిలో తెలంగాణ భేష్

మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ): టీకాలు, జనరిక్ ఔషధాల తోపాటు క్యాన్సర్, ఇతర సంక్లిష్ట వ్యాధుల నివారణకు అవసరమైన బయోసిమిలర్స్ ఉత్పత్తిలో ప్రపంచ గమ్యస్థానంగా తెలంగాణ వృద్ధి చెందిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో మరింత ముందడుగు వేసే దిశగా ప్రస్థానం కొనసాగుతోందని తెలిపారు. మంగళవారం మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో ఇండో-బెల్జియం లైఫ్ సైన్సెస్ సదస్సును ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా 33% వ్యాక్సిన్లు, జనరిక్ ఔషధాలు తెలంగాణ నుంచే సరఫరా అవుతున్నాయన్నారు. కొత్త అవకాశాలతో బెల్జియం కంపెనీలకు ఆహ్వానం పలుకుతున్నామని చెప్పారు. కాగా, వచ్చే ఏడాది ఫిబ్రవరి 24-26 మధ్య హైదరాబాద్‌లో జరగనున్న బయో ఏషియా సదస్సులో ఇక్కడికి వచ్చిన ప్రముఖులంతా పాల్గొనాలని కోరారు. ఈ సదస్సుకు బెల్జియం రాయబారి డిడియర్ వాండర్హాసెల్ట్, డాక్టర్ రెడ్డీస్ ఎండీ జీ.వీ ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

అదానీకి రేటింగ్స్ దెబ్బ

అమెరికా కేసు నేపథ్యంలో ఏడు సంస్థలకు మూడీస్ నెగెటివ్ ఔట్‌లుక్

పలు అదానీ బాండ్లను ప్రతికూలంలో పెట్టిన ఫిచ్

న్యూఢిల్లీ, నవంబర్ 26: అమెరికా లంచం కేసులో గౌతమ్ అదానీ ఇరుక్కోవడం.. అదానీ గ్రూప్‌నకు రకరకాల సమస్యల్ని తెచ్చిపెడుతున్నది. ఇప్పటికే ఆయా కంపెనీల షేర్ల విలువ దేశీయ స్టాక్ మార్కెట్‌లో పడిపోతుండగా, విదేశీ మదుపరులు పెట్టుబడులకు దూరం జరుగుతున్నారు. తాజాగా ప్రముఖ గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీలైన మూడీస్, ఫిచ్‌ల సెగ కూడా అదానీకి తగిలింది. అదానీ గ్రూప్‌లోని ఏడు సంస్థల రేటింగ్ ఔట్‌లుక్‌ను 'స్టేబుల్' నుంచి 'నెగెటివ్'లోకి దిగజార్చినట్టు మంగళవారం మూడీస్ ప్రకటించింది. వీటిలో అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ లిమిటెడ్, రెండు అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ విభాగాలు, అదానీ ట్రాన్స్‌మిషన్ స్టెప్ వన్ లిమిటెడ్, అదానీ ట్రాన్స్‌పోర్టేషన్ రెస్ట్రిక్టెడ్ గ్రూప్ 1, అదానీ ఎలక్ట్రిసిటీ ముంబై లిమిటెడ్, అదానీ ఇంటర్నేషనల్ కంటైనర్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలున్నాయి. మరోవైపు అదానీ ఎనర్జీ, అదానీ ఎలక్ట్రిసిటీ ముంబై బాండ్లను నెగెటివ్ మోడ్‌లో పెట్టి నట్టు ఫిచ్ రేటింగ్స్ స్పష్టం చేసింది. దీంతో ఆయా సంస్థల్లోకి పెట్టుబడులు, బాండ్ల క్రయవిక్రయాలు రిస్క్‌లో పడ్డట్టైంది.

టోటల్‌ఎనర్జీస్‌పై..

ఫ్రాన్స్‌కు చెందిన ఇంధన దిగ్గజం టోటల్‌ఎనర్జీస్.. అదానీ గ్రూప్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టబోమంటూ చేసిన ప్రకటనపై గ్రూప్ సంస్థ స్పందించింది. మా కార్యకలాపాలపై ఈ నిర్ణయం ఏ రకమైన ప్రభావం చూపబోదంటూ అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ పేర్కొన్నది.

నష్టాల్లో స్టాక్స్

మంగళవారం స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో వివిధ అదానీ గ్రూప్ సంస్థల షేర్ల విలువ గరిష్ఠంగా 7 శాతానికిపైగా పడిపోయింది. బీఎస్ఈలో అదానీ గ్రీన్ ఎనర్జీ 7.05 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 4.78 శాతం, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 3.79 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 3.50 శాతం, అదానీ పోర్ట్స్ 3.23 శాతం, అదానీ విల్మర్ 2.44 శాతం, అంబుజా సిమెంట్స్ 2.30 శాతం, అదానీ పవర్ 2.04 శాతం, సంఘీ ఇండస్ట్రీస్ 1.91 శాతం, ఏసీసీ 1.37 శాతం, ఎన్టీటీవీ 0.09 శాతం మేరకు దిగజారాయి. ఇక బీఎస్ఈ ప్రధాన సూచీ సెన్సెక్స్ 105.79 పాయింట్లు క్షీణించి 80,004.06 వద్ద, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 27.41 పాయింట్లు కోల్పోయి 24,194.50 వద్ద నిలిచాయి.

ఆదివరాహ స్వామికి 'దివకొండ' పూజలు

దివకొండ దామోదర్ రావు సతీమణి రాణికి ఆదివరాహ స్వామి చిత్రపటం అందజేస్తున్న అర్చకులు

కమాన్‌పూర్, నవంబర్ 26 : కమాన్‌పూర్‌లోని ఆదివరాహ స్వామి క్షేత్రాన్ని నమస్తే తెలంగాణ దినపత్రిక ఎండీ దివకొండ దామోదర్‌రావు సతీమణి రాణి మంగళవారం దర్శించుకున్నారు. స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. అలాగే ఆలయ ఆవరణలోని రాతిబండలపై స్వామి వారి పాదాలు, నాగదేవతలను దర్శించుకున్నారు. అనంతరం అర్చకుడు రామానుజం ఆశీర్వచనాలు అందించగా, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయానికి వచ్చే భక్తులకు మధ్యాహ్నం అన్నప్రసాదం (అన్నదానం) చేశారు. ఆమె వెంట కుటుంబసభ్యులు, బంధువులు ఉన్నారు.

ఆ అవ్వకు దిక్కెవ్వరు..?

- ఇల్లు ఉన్న బయట కాలం వెళ్ల దీస్తున్న రాజవ్వ
- గతంలో భర్త, కొడుకు, మనుమడు మృతి
- వృద్ధురాలిని కనికరించని కుటుంబ సభ్యులు

ప్రభుత్వ పాఠశాలలో నిద్రపోతున్న రాజవ్వ

ముత్తారం, నవంబర్ 26: మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు మచ్చుకైనా లేడు చూడు మానవత్వం ఉన్నవాడు అని ఓ కవి రాసిన కవిత అచ్చం ఈ రాజవ్వ విషయంలో నిజమైనట్టు ఉంది. వివరాలిలా ఉన్నాయి. మండల కేంద్రంలో సముద్రాల రాజవ్వకు సొంత ఇల్లు ఉన్నా రెండేళ్లుగా బయటనే కాలం వెళ్లదీస్తుంది. సముద్రాల రాజవ్వ,మల్లయ్యలకు కొడుకు తిరుపతి, కోడలు రమాదేవి ఉన్నారు. పదేళ్ల క్రితంకొడుకు, ఏడేళ్ల క్రితం భర్త చనిపోయారు. దుఃఖం మింగుకుంటు తిరుపతి కొడుకు విజయ్‌తో సొంత ఇంట్లోనే ఉన్నది మనుమడు విజయ్ ఉన్నంత వరకు ఆ వృద్ధురాలికి ఏ ఇబ్బంది లేదు. మూడేళ్ల క్రితం మనుమడు కూడా చనిపోవడంతో రాజవ్వ పరిస్థితి దయనీయమంగా మారింది. అప్పటి నుంచి తన ఇంట్లోకి మిగతా కుటుంబ సభ్యులు రానివ్వడం లేదు. దీంతో బిక్కుబిక్కుమంటూ ఎక్కడ కాస్త చోటు దొరికితే అక్కడే కాలం వెళ్ల దీస్తుంది. రాజవ్వను ఇంట్లో ఉండనివ్వాలని పెద్దమనుషులు చెప్పినా కుటుంబ సభ్యులు రానివ్వడం లేదు. తనకు ఆరోగ్యం సరిగా లేదని, వెన్నునొప్పితో బాధపడుతున్నానని ఆ వృద్ధురాలు కన్నీటి పర్యంతమైంది. నెల నెలా వచ్చే పింఛన్ డబ్బులు మందులకు సరిపోవడం లేదని, వండుకోవడానికి సామగ్రి లేక పోవడంతో మధ్యాహ్నం పాఠశాలలో పెడుతున్నారని, సాయంత్రం వాడలో ఎవరైనా పెడితే తిన్నట్టు, లేకపోతే పస్తులు ఉంటున్నానని రాజవ్వ రోదిస్తూ తెలిపింది. ఆమె కొన్ని రోజుల నుంచి ఓ షెడ్ ముందు ఉండేదని, ఇప్పుడు ఆ షెడ్డు కూల్చివేయడంతో రాత్రి గ్రామ పంచాయతీలో, ప్రభుత్వ పాఠశాలలో కాలం వెళ్లదీస్తుందని స్థానికులు చెబుతున్నారు. అధికారులు గాని, నాయకులు గాని స్పందించి ఆమెను తన ఇంట్లో ఉంచే ప్రయత్నం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు

'దీక్షా దివస్' సన్నాహక సమావేశం సక్సెస్

దీక్షా దివస్ సన్నాహక సమావేశాన్ని పెద్దపల్లిలో మంగళవారం నిర్వహించారు. ఈ నెల 29న దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లా నలుమూల నుంచి ప్రజలు పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌కు తరలి రావాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విజ్ఞప్తి చేశారు. సన్నాహక సమావేశానికి జిల్లా నలుమూలల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

- పెద్దపల్లి, నవంబర్ 26(నమస్తే తెలంగాణ)/పెద్దపల్లి

కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

గోదావరిఖని, నవంబర్ 26: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని జిల్లా కార్మిక సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. గోదావరిఖని ప్రధానచౌరస్తాలో జేఏసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఇక్కడ సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి, టీయూసీఐ రాష్ట్ర నాయకుడు తోకల రమేశ్, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి దాముక లచ్చన్న, రాష్ట్ర నాయకులు ఈసంపెల్లి రాజేందర్, ఇక్కడ కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. గోదావరిఖని పైలాన్ చౌరస్తాలో ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. జిల్లా అధ్యక్షుడు ఈ నరేశ్, మెరుగు చంద్రయ్య పాల్గొన్నారు.

పెద్దపల్లి టౌన్, నవంబర్ 26: కేంద్రంలో ఎన్డీఏ అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యతిరేక విధానాలపై కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మంగళవారం పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. పెద్దపల్లిలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, కడారి సునీల్, నాయకులు భీమన్న, బొంకూరి సాగర్, కుక్క అన్వేశ్, మరి యా, దొడ్డె బాబు, రాజేశ్, తిరుపతి పాల్గొన్నారు.

జ్యోతినగర్, నవంబర్ 26: ఎన్టీపీసీ లేబర్ గేట్‌లో కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు నిరసన తెలిపారు. సీఐటీయూ ఆధ్వర్యంలో రామగుండం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.

పెద్దపల్లి టౌన్, నవంబర్ 26: కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్దపల్లిలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఇక్కడ సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, కడారి సునీల్, నాయకులు భీమన్న, బొంకూరి సాగర్ పాల్గొన్నారు.

ఓసీపీ 5లో శావల్ యంత్రం దగ్ధం

శావల్‌కు అంటుకున్న మంటలు

గోదావరిఖని, నవంబర్ 26: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్ 1 పరిధిలోని ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు 5లో కోల్ లోడింగ్ చేస్తున్న సింధూ (10 క్యూబిక్ మీటర్స్) శావల్ యంత్రంలో ఆకస్మికంగా మంటలు వ్యాపించి దగ్ధమైంది. మంగళవారం సాయంత్రం బొగ్గు లోడింగ్ చేస్తున్న క్రమంలో మంటలు రావడంతో శావల్‌పై పనిచేస్తున్న ఆపరేటర్, సమీపం ఉన్న వ్యక్తులు దూరంగా వెళ్లిపోమాయారు. చిన్న పాటి మంటలతో శావల్ అంటుకోని భారీ మంటలు లేచి దగ్ధం అయింది. ఓసీపీ 5 ప్రాజెక్టులో చాల కాలంగా పనిచేస్తున్న శావల్ యంత్రం అయిల్ లికేజీ వలన ప్రమాదం జరిగినట్లుగా అధికారులు భావిస్తున్నారు. శావల్ యంత్రం విలువ రూ. కోటి ఉంటుందని అంచనా వేస్తున్నారు.

ప్రమాదంపై విచారణ జరిగిపించాలి

అధికారుల నిర్లక్ష్యంతోనే ఓసీపీ 5 ప్రాజెక్టులో శావల్ దగ్ధం అయిందని దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని హెచ్ఎంఎస్ ప్రధానకార్యదర్శి రియాజ్ అహ్మద్ డిమాండ్ చేశారు. అధికారులు కేవలం బొగ్గు ఉత్పత్తిపై దృష్టి సారిస్తున్నారని, యంత్రాల మరమ్మతును మరిచిపోవడం వలనే సింగరేణికి భారీగా నష్టం జరుగుతున్నట్లు ఆరోపించారు.

విద్యార్థిని శైలజకు నివాళి

ర్యాలీ తీస్తున్న జీఆర్ఎస్ నాయకులు

పెద్దపల్లి/పెద్దపల్లి టౌన్, నవంబర్ 26 : గురుకుల విద్యార్థిని శైలజకు మృతికి సంతాపంగా పెద్దపల్లిలో బీఆర్ఎస్ నాయకురా లు దాసరి ఉష ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ తీశారు. మంగళవారం పెద్దపల్లి బస్‌స్టాండ్ సమీ పంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శైలజ చిత్రప టానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉష మాట్లాడారు. కుమ్రం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం తిని అస్వస్థతతో హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతున్న శైలజ మృతి చెందడం హృదయాన్ని కలచివేసిందన్నారు. విద్యార్థిని మరణానికి బాధ్యత ఎవరిది? తల్లిదండ్రుల గుండె కోతను ఎవరు తీరుస్తారు? శైలజ మృత దేహాన్ని ఎందుకు దొంగచాటున తరలించారో? చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. మృతురాలి కుటుంబాన్ని ప్రభు త్వం అదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు ఎండీ ఖదీర్, సామోజు రవితేజ, రవి, నాని, చిటవేన వినీత్ కుమార్, బోల్లం ముమేష్, సోహెల్, మచ్చ రాహుల్, జనగామ చిన్ను, హనీ, తదితరులు పాల్గొన్నారు.

కోర్టులో నాగుపాము హల్చల్

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 26: గోదావరిఖని మున్సిఫ్‌కోర్టులో మంగళవారం ఓ నాగుపాము హల్చల్ చేసింది. కోర్టు ప్రాంగణంలో కక్షిదారులు కూర్చునే బెంచీల్లోని పైప్‌లోనుంచి బయటకు రావడంతో సిబ్బంది, కక్షిదారులు ఆందోళనకు గురయ్యారు. దీంతో ఓ వ్యక్తి చాకచక్యంగా పైప్‌లో నుంచి పామును పట్టుకొని అడవిలోకి వదిలివేశాడు.

దళిత బంధు సాధన సమితి కార్యవర్గం

మంథని, నవంబర్ 26: దళిత బంధు సాధన సమితి డివిజన్ కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. మంథని నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా గద్దల శంకర్, డివిజన్ ప్రధాన కార్యదర్శిగా పొన్నగంటి రాజనర్సు, ఉపాధ్యక్షులుగా తోటపల్లి రాజబాపు, కాదాసు తిరుపతి, కోశాధికారిగా దాసరి రామస్వామి, సహాయ కార్యదర్శిగా మడిపెల్లి కమలాకర్, బూడిద సమ్మయ్య, ప్రచార కార్యదర్శిగా పులూరి తిరుపతి, ముత్తారం మండల అధ్యక్షుడిగా అగ్గిమల్ల కొమురయ్యలను ఎన్నుకున్నారు. డిసెంబర్ 7న కాటారంలో దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.

SUPER HIT... నేడే చూడండి

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్‌టీసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

ముల్లికార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.15,6.00
రాజధాని - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30
వెంకటరమణపద్మావతి ఎ/సి - కాచిగూడ 6.15
ఆరాధన - తార్నక 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జేడిమెట్ల 11.00,6.00
మహలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
ప్రసాద్ - ఎస్.డీ.ఓ.గ్యాస్ 11.55,5.35,10.45
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.15AM,11.05PM
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.05,11.05PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.35,7.35,10.40
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.10,5.05,7.40,11.05
PVR గలేరియా ఎ/సి - పంజాగుట్ట 10.55,4.10
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.10,4.25PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 1.35,7.35,11.00
PVR ప్రసాద్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.00,4.45,1.15
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.05,7.45,11.10
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 10.05,8.00,11.10
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 10.20,10.50PM
సంధ్య 35 ఎ/సి - ఆర్‌టీసి క్రాస్ రోడ్స్ 2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
ప్పుష్ప - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
పెన్షేషన్ ఎ/సి - ఖైరతాబాద్ 2.45(ఒక్క ఆట)
రంగ 70 ఎ/సి - జేడిమెట్ల 2.00,9.00
పంపూర్ణ - పద్మశాలిపురం 11.15,2.15,6.15,9.15
తాళ్ళూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.15
లక్ష్మీ - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
తాళ్ళూరి - ఇనిమల్ క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,6.00
AMB ఎఎంబి సినిమాస్ - గచ్చిబౌలి 9.45,4.05,7.10,10.25
అమీర్‌పేట్ 10.10,1.10,7.40,10.30
లక్ష్మీకళ పిసీప్లెక్స్ - మూసాపేట్ 11.15,6.30PM
INOX అశోక - మైలాక్స్‌న్ 9.50,1.15,7.30,10.55
AMR ఎఎంఆర్ సినిమాస్ ఎ/సి - మౌలాలి 10.00,1.10,4.30,7.45,9.45,11.00
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 1.15,10.15PM
MOVIETIME ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ 4.30PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 10.45,7.15 PM
ASIAN ఎంకాప్ - ఉప్పల్ 10.25,1.30,4.40,7.45,10.30
ASIAN పీపీ పేర్లర్ - ఉప్పల్ 10.30,1.40,4.30,7.40,10.50
ASIAN ఎంఎల్‌ఆర్ - నారపల్లి 10.20,1.30,4.35,7.40,10.35
G2K జీపీఆర్ - కూకట్‌పల్లి 10.00,1.10,4.20PM
ASIAN రాశిక - కాప్రా 1.35,4.40,7.45,11.00
పీవీఆర్ సినిమాస్ - కొంపల్లి 10.20,1.20,4.35,7.40,10.45
మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 4.10,10.50 PM
మిరాజ్ సినిమాస్ - బడేపల్లి 1.20,7.30,10.50PM
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 4.10,7.30PM
రాఘవేంద్ర ఎ/సి - మల్కాజ్‌గిరి 4.50,10.50
లక్ష్మినరసింహా - మియాపూర్ 1.00,4.40,10.50
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 10.40,4.40PM
వివేకా - సికింద్రాబాద్ 10.20,4.20PM
పీవీఆర్ సినిమాస్ - చర్లపల్లి 10.30,1.25,4.35,7.45,10.55
జెమిని ఎ/సి - వరంగల్ | రాజేష్ ఎ/సి - గోదావరిఖని | లక్ష్మీ ఎ/సి - మహబూబాబాద్
తిరుమల ఎ/సి - ఖమ్మం | వెంకటేశ్వర - దేవరకొండ | శ్రీనివాస ఎ/సి - వనపర్తి
ఏషియన్ ప్లాటైజ్ - కరీంనగర్ | పార్థసారథి ఎ/సి - కల్వకుర్తి | వసుంధర ఎ/సి - భువనగిరి
GLOBAL CINEMAS RELEASE

BIGGEST BLOCKBUSTER 4వ వారం



సంధ్య 35 ఎ/సి - ఆర్‌టీసి క్రాస్ రోడ్స్ 2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
కో